01ATP07F_01ATP07F.qxd 07-02-2024 PM 10:47 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 08 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

కానిస్టేబుల్ గణేష్‌కు కన్నీటి వీడ్కోలు

- అధికార లాంచనాలతో అంత్యక్రియలు - పలువురు రాజకీయ ప్రముఖుల నివాళి

కానిస్టేబుల్ అధికారిక లాంచనాలతో గణేష్ అంత్యక్రియలు నిర్వహిస్తున్న పోలీసులు

ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఎర్రచందనం స్మగ్లర్ల ఘాతుకానికి బలైన పోలీసు కానిస్టేబుల్ గణేష్‌కు కుటుంబ సభ్యులతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజలు విశేషంగా పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మంగళవారం తెల్లవారు జామున పలమనేరు నియోజక వర్గంలో ఎర్రచందనం స్మగ్లర్ల వాహనాన్ని ఆపేప్రయత్నం చేసిన గణేష్‌ను కారుతో గుద్దించి చంపిన విషయం తెలిసిందే.. ఈ విషయం తెలియగానే ధర్మవరం దుఃఖసాగరంలో మునిగింది. శోకపూరితమైన వాతావరణంలో బుధవారం ధర్మవరంలో గణేష్ అంత్యక్రియలు అధికారిక లాంచనాలతో జరిగాయి. నాలుగవ బెటాలియన్ డిఐజి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పోలీసులు అంతిమంగా సెల్యూట్ చేసి తమ సంతాపాన్ని ప్రకటించారు.

శవపేటికపై పడి విలపిస్తున్న గణేష్ భార్య అనూష

మంగళవారం రాత్రి ధర్మవరం చేరుకున్న గణేష్ భౌతిక కాయంపై పడి గణేష్ తల్లి అలివేలమ్మ, భార్య అనూష, చిన్నారి కుమారులతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపించారు. కన్నీటి పర్యంతమైన వారిని ఓదార్చడం ఎవరితరమూ కాలేదు. బాదిత కుటుంబం వారు చేసిన ఆర్థనాదాలు అక్కడ ఉన్నవారందరికీ కన్నీరు పెట్టించింది. చిన్నారి పిల్లల భవిష్యత్తును తలచుకుంటూ పలువురు ఎక్కిఎక్కి ఏడ్చారు. లే నాన్నా అంటూ పిల్లలు గణేష్ శవంపై పడి రోదించడం అందరినీ కలచివేసింది. పూలవాన మధ్య గణేష్ అంతిమయాత్ర సాగింది. అంత్యక్రియల సందర్భంగా అక్కడ చోటుచేసుకున్న రోదనలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి నాయకులు పరిటాల శ్రీరామ్, బికె పార్థసారథి, స్థానిక ఎంఎల్ఎ సోదరుడు కేతిరెడ్డి వెంకటక్రిష్ణారెడ్డిలతో పాటు పలువురు పుష్పగుచ్చాలతో నివాళులు అర్పించారు. బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం గోనుగుంట్ల సూర్యనారాయణ లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేశారు. అంత్యక్రియల సందర్భంగా రాష్ట్రంలో రక్షకబటులకే రక్షణ లేకపోవడం దురదృకరమని పలువురు ప్రభుత్వాన్ని తిట్టి పోశారు. ఎర్రచందనం స్మగ్లర్లను అణచివేయలేని ప్రభుత్వ చేతకానితనాన్ని వారు ప్రశ్నించారు. గణేష్ హత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

18న సిద్ధం బహిరంగ సభ..!

- పొత్తుల కోసం తహతహలాడుతున్న చంద్రబాబు - కరోనాలో వాలెంటీర్ సేవలు ప్రజలంతా చూశారు - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్న సిద్ధం బహిరంగ సభ ఈ నెల 18న రాప్తాడు వద్ద నిర్వహించ నున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన రాప్తాడు వద్ద జరగనున్న సిద్ధం బహిరంగ సభ ఏర్పాట్లను పార్టీ నేతలతో కలిసి మంగళవారం పరిశీలించారు. సభ వేదిక, పార్కింగ్, ఇతరాత్ర ఏర్పాట్లపై నాయకులు, అధికారులతో అడిగి తెలుసకుని పలు విషయాలపై సూచనలు చేశారు. అనంతరం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 11న జరగాల్సిన సిద్ధం బహిరంగ సభను 18న నిర్వహించడం జరుగుతుందన్నారు. వైసీపీ శ్రేణులతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం నిర్వహించడానికై రీజనల్ వారీగా సిద్ధం సభలను నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికే బీమిలి, ఏరూరులలో సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సొంత ప్రాంతమైన రాయలసీమ రీజనల్ సమావేశాన్ని 18న నిర్వహించడం జరుగుతుంది. మధ్యాహ్నం 1 గంటకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సభకు హాజరు అవుతారన్నారు. 2014, 2019 ఎన్నికల్లో రాయలసీమ ప్రాంత ప్రజలు వైసీపీకి అత్యధిక స్థానాలు అందించారన్నారు. గత ఎన్నికల్లో రాయలసీమలో మూడు స్థానాలకు మాత్రమే ఈ ప్రాంత ప్రజలు టిడిపిని పరిమితం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో రాయలసీమలో అన్ని స్థానాలు గెలిచే లక్ష్యంగా మంత్రి స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు పొత్తుల కోసం తహతహలాడుతున్నారని అందులో భాగంగానే బిజెపి పొత్తులతో సమావేశం అవుతున్నారన్నారు. బిజెపి నేతలతో చంద్రబాబు సమావేశం తమకు ఆశ్చర్యం అనిపించ లేదని, తాము ఊహించిందే నన్నారు. ఇప్పటికే అన్ని పార్టీలతో చంద్రబాబు టచ్‌లో ఉన్నారని, పరోక్షంగా కాంగ్రెస్ కూడా చంద్రబాబు వెనకే ఉందన్నారు. బిజెపిలో కూడా టిడిపి నేతలే ఉన్నారని ఎంత మంది కలిసి వచ్చినా మాకు ఇబ్బంది లేదని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సింగిల్‌గానే వస్తారన్నారు. వాలెంటీర్లపై చంద్రబాబు వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు. కరోనా సమ్యంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఇళ్లల్లో దాక్కుంటే ప్రజలకు సేవలు అందించింది వాలెంటీర్లు మాత్రమే అన్నారు. వాలెంటీర్లు అందించిన సేవలు రాష్ట్ర ప్రజలంతా చూశారని స్పష్టం చేశారు. భద్రత లేదని షర్మిల మాట్లాడారని కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా మద్దతుతో గెలిచి మమ్మల్ని ఇబ్బందిపెట్టాలని చూశారని, తమ నాయకుడిని జైల్లో పెట్టి ఇబ్బంది పెట్టిన అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పాదయాత్ర సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి భద్రత కల్పించలేదని పేర్కొన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అసలైన వారసులు ఎవరన్నది ప్రజలే నిర్ణయిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఆయా కార్యక్రమాల్లో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలసీల రఘురామ్, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగర మేయర్ వసీం, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, హిందూపురం పార్లమెంట్ సమన్వయ కర్త శాంతమ్మ, రాయదుర్గం, మడకశిర, అసెంబ్లీ సమన్వయ కర్తలు మెట్టు గోవిందరెడ్డి, ఈరలక్కప్ప, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు సైపుల్లా బేగ్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

తనకు రెండు సీట్లు ఇవ్వలేమని చంద్రబాబు చెప్పలేదు

- తాడిపత్రితోపాటు అనంతపురం లోక్ సభ అడిగాం - అనంతపురం లోక్ సభ ఓసిల సీటు

- తాడిపత్రికి ప్రత్యేక మేనిఫెస్టో ప్రకటిస్తాం..- జేసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడి..

విలేకరులతో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలంలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేసి అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య బస్సు యాత్ర బుధవారం ముగిసింది. యాడికి మండల కేంద్రంలో ఓం శాంతి నగర్ నుంచి కోన రోడ్డు సర్కిల్ వరకు జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి, టిడిపి శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో జెసి కుటుంబానికి రెండు సీట్లు ఇవ్వలేమని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తమతో చెప్పలేదన్నారు. తాడిపత్రి అసెంబ్లీ సీటు తన కుమారుడు అస్మిత్‌రెడ్డికి, అనంతపురం లోక్ సభ సీటు మా అన్న కుమారుడు జెసి పవన్‌రెడ్డికి ఇవ్వాలని అడిగినట్లు ఆయన తెలిపారు. ఒక కుటుంబానికి ఒక సీటు అన్నది తమకి వర్తించదని ఒక ప్రశ్నకి సమాధానంగా ఆయన చెప్పారు. తాడిపత్రి అసెంబ్లీ సీటును మరో కుమారుడు జేసి పవన్‌రెడ్డిఅడిగినా ఇస్తామన్నారు. అనంతపురంలో లోక్ సభ సీటు ఓసి జనరల్ సీట్ అని, బిసిలకు రిజర్వ్ చేయలేదని, గతంలో ఎప్పుడూ అనంతపురం లోక్ సభ నుంచి రెండ్లు, కమ్మసామాజిక వర్గం వారు గెలిచినట్లు.. ఒకసారి మాత్రమే బిసి సామాజిక వర్గానికి చెందిన కాలవ శ్రీనివాసులు గెలిచినట్లు ఆయన గుర్తు చేశారు. అనంతపురం లోక్ సభ నుంచి గతంలో అంతోస్‌రెడ్డి, నారాయణస్వామి, ధరూరి పుల్లయ్య, అనంత వెంకటేష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, జెసి దివాకర్‌రెడ్డి, ఎంపిపిలుగా గెలిచినట్లు ఆయన ఇందులో భాగంగా అనంతపురం లోకసభ నుంచి టిడిపి తరుపున జేసి పవన్‌రెడ్డిని బరిలో నిలుపుతారని మేము ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశంతో బిజెపి పొత్తు ఉంటుందని భావిస్తున్నామని, అంత లేనిది డిల్లీ నుంచి చంద్రబాబుకు పిలుపురానున్నారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై వైసీపీ ఎమ్మెల్యేలు వ్యక్తిగతంగా విమర్శించడం సరికాదని, ఈ విషయంలో వైఎస్.జగన్ తమ ఎమ్మెల్యేలను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో తాడిపత్రి నియోజకవర్గంలో యాడికి కాలువకు ఒకసారి కూడా నీళ్లు వదల్లేదని, పత్తిపంట పండించిన కొనుగోలు చేసే వారు లేరన్నారు. తద్వారా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రానైట్ పరిశ్రమ కూడా ఇబ్బందుల్లో ఉందన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో సాగునీరు రహదారులు విద్యుత్ సమస్యలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని ఎమ్మెల్యే ఏమి పట్టించుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తరపున తమ నేత చంద్రబాబునాయుడు ప్రజల కోసం ఒక మేనిఫెస్టో విడుదల చేస్తారని, తాడిపత్రి ప్రాంత ప్రజల కోసం తాము ఒక మేనిఫెస్టోను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.



జేసి ప్రభాకర్‌రెడ్డి టిడిపి శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

10న అనంతకు సుప్రీంకోర్టు జడ్జిల రాక

-ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలి -జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఈ నెల 10వతేదీన జిల్లాకు సుప్రీంకోర్టు జడ్జిలు రానున్నారని, ఇందుకోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 10వతేదీన అనంతపురం జెఎన్‌టియులోని ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో నిర్వహించే వర్క్‌షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సుప్రీంకోర్టు జడ్జిలు, హైకోర్టు జడ్జిలు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 10న జెఎన్‌టియులోని ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే వర్క్‌షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి గౌరవ జస్టిస్ ఆశానుద్దీన్, అమానుల్లా ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారన్నారు. ముఖ్యఅతిథులుగా న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి, బార్ కౌన్సిలర్ ఇఫ్ ఇండియా, సుప్రీంకోర్టు చైర్మన్, సీనియర్ అడ్వకేట్ మనన్‌కుమార్‌మిశ్రా హాజరుకానున్నారన్నారు. సు ప్రీంకోర్టు జడ్జిలు, హైకోర్టు జడ్జిలు జిల్లాకు రానున్న నేపథ్యంలో ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, అధికారులను ఆదేశించారు. జడ్జిలు ఏ సమయానికి వస్తున్నారు. వారికి భోజనం, వసతి ఏర్పాట్లు, ఎప్పుడు వెళుతున్నారు, ఏ రూట్‌లో వెళుతున్నారు, గాడ్ ఆఫ్ ఆనర్ ఏర్పాట్లు, తదితర అన్ని రకాల ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎస్కార్ట్, పార్కింగ్, ప్రోటోకాల్ డ్యూటీ పకడ్బంధీగా చేయాలన్నారు. కాన్వాయ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయాలన్నారు. కాన్వాయక్‌లో స్పెషలిస్టు డాక్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. వెన్యూ కేంద్రం వద్ద ఫైరింజన్ అందుబాటులో వుంచాలన్నారు. జడ్జిలకు భోజనం నాణ్యతగా ఏర్పాటు చేయాలన్నారు. జడ్జిలు వచ్చి వెళ్లే రూట్‌లో విరివిగా శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, మున్సిపల్ కమీషనర్ మేఘస్వరూప్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటీవ్ వైస్‌చైర్మన్ ఎ.రామిరెడ్డి, అడ్వకేట్లు హరినాథ్‌రెడ్డి, నరసింహులు, అనంతపురం బార్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఒ రాణిసుస్మిత, డిప్యూటి కలెక్టర్లు వరుప్రసాద్, వెంకటనారాయణమ్మ, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, డిఎంహెచ్ఎం డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఐ అండ్ పిఆర్ డిఐపిఆర్ఒ గురుస్వామిశెట్టి, డిటిసి వీర్రాజు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో రక్షక భటులకే రక్షణ కరవు

- గణేష్ హత్యకు ప్రభుత్వమే బాద్యత వహించాలి - గోనుగుంట్ల సూర్యనారాయణ డిమాండ్

గణేష్ భార్య అనూషకు రూ.లక్ష అందజేస్తున్న గోనుగుంట్ల

ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ప్రజలకే కాకుండా ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించడంతో పాటు చట్టాలను పరిరక్షించే పోలీసులకే ఈ ప్రభుత్వంలో రక్షణ కరువు అయ్యిందని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ వాపోయారు. కానిస్టేబుల్ గణేష్ భౌతికకాయంపై పుష్పగుచ్చంతో నివాళి అర్పించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎర్రచందనం స్మగ్లర్లకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ పెద్దలే ఈ హత్యకు బాద్యత వహించారని ఆయన డిమాండ్ చేశారు. నీతి-నిజాయతీకి మారుపేరైన గణేష్‌ను మట్టుపెట్టడంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హస్తం ఉందని ఆయన ఆరోపించారు. ఈ అరాచక పాలనలో ఎంతోమంది నిజాయతీ పరులైన ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గణేష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాల్సిన బాద్యత కూడా ప్రభుత్వానిదేనని ఆయన తెలిపారు. గణేష్ భార్య విద్యార్హతను బట్టి తహశీల్దార్ స్థాయి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 10 సెంట్ల ఇంటిస్థలంతో పాటు గృహ నిర్మాణానికి అయ్యే మొత్తాన్ని ప్రభుత్వమే ఇవ్వాలని ఆయన కోరారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా వారి చదువులకు అయ్యే ఖర్చును కూడా ప్రభుత్వమే భరించాలని ఆయన డిమాండ్ చేశారు. గణేష్ కుటుంబానికి కేవలం రూ.30 లక్షల పరిహారం ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం తగదని, కనీసం కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇసుక, మట్టి, మైన్, వైన్‌లతో అధికారపార్టీ అధినాయకులు విచ్చలవిడిగా అక్రమ వ్యాపారం చేసుకుంటూ దోచుకుంటోందని ఆయన ఆరోపించారు. వీరి దుచ్చర్యలను అడ్డుకునే గణేష్‌లాంటి ఉద్యోగుల ప్రాణాలను పథకం ప్రకారం తీస్తున్నారని ఆయన వాపోయారు. గత ప్రభుత్వంలో ప్రజలకు లభించిన రక్షణ, ఈ ప్రభుత్వంలో లభిస్తున్న రక్షణను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఈ సైకో సిఎంను సాగనంపితేకాని రాష్ట్రానికి రక్షణ ఉండదని ఆయన సూచించారు. కానిస్టేబుళ్ళకు వస్తున్న జీతాలలో దాదాపు రూ.10వేలు దాకా తగ్గించి ముఖ్యమంత్రి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన నొక్కివెప్పారు.

గణేష్ కుటుంబానికి రూ.లక్ష సాయం :

హత్యకు గురైన పోలీస్ కానిస్టేబుల్ గణేష్ కుటుంబానికి గోనుగుంట్ల సూర్యనారాయణ రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చిన గోనుగుంట్ల వారికి అభయం ఇచ్చారు. అధికారంలోకి వచ్చేది తమ ప్రభుత్వమేనని, గణేష్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని ఆయన బరోసా ఇచ్చారు. గోనుగుంట్ల ఆదరాభిమానాలకు గణేష్ కుటుంబం ధన్యవాదాలు తెలిపింది. ఆయన వెంట నాయకులు డిష్ రాజు, అరవిందరెడ్డి, పరమేష్, గిరిధర్, నారాయణస్వామి, నరేంద్రనాథ్‌రెడ్డి,వీరనారప్పలతో పాటు పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

తొలిఓటు టిడిపికే వేస్తాం.. కాలవతో యువ ఓటర్లు

అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో

జీవితంలో తొలిసారి ఓటింగ్‌లో పాల్గొనబోతున్నామని, టిడిపి గెలుపులో తాము కూడా భాగస్వాములవుతామని పలువురు విద్యార్థులు ప్రకటించారు. బుధవారం సాయంత్రం నగరంలోని ఓ ప్రైవేటు కళ్యాణమండపంలో రాయదుర్గం నియోజకవర్గ విద్యార్థులతో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతపురంలోని వివిధ కాలేజీల్లో చదువుకుటున్న రాయదుర్గం విద్యార్థులు ఇందులో పాల్గొన్న సమకాలిన రాజకీయాలపై వారి అభిప్రాయాలను కాలవ శ్రీనివాసులుతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి అనే అరాచకశక్తి రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టించిందన్నారు. ప్రజల ఆశయాలను వమ్ముచేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న వైసీపీని చిత్తుగా ఓడించడానికి యువత నడుం బిగించాలన్నారు. నాలుగున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదన్నారు. పరిశ్రమలు రాని కారణంగా కొత్తఉ ద్యోగాల కల్పన కలగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి ఎన్నికలు చితికిపోయిన ఆంధ్రప్రదేశ్ దుస్థితిని మార్చేవిగా ఉండాలన్నారు. దాని కోసం యువత చంద్రబాబు నాయకత్వాన్ని బలంగా సమర్థించాలని కోరారు. టిడిపి-జనసేన కూటమి కొలువుదీరిన తరువాత రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కార్యచరణ ఉంటుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే సత్తా చంద్రబాబుకు మాత్రమే ఉందని కాలవ పేర్కొన్నారు.

యువతతో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి - ఎంపిపి

లేపాక్షి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి వెంకటరత్నమ్మ

మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని ఎంపిపి వెంకటరత్నమ్మ అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఎంపిపి వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండల పరిషత్ నిధులతో మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. మరికొన్ని పనులకు భూమిపూజ చేశామన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పలు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ నాగరాజు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పలు పాఠశాలల్లో నాడు - నేడు కింద అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు విద్యార్థులు అనువైన వాతావరణం కల్పించాలన్నారు. హౌసింగ్ ఎఇ త్రిశూల్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో 420 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచు ఆదినారాయణ మాట్లాడుతూ ఓరియంటల్ ఉన్నత పాఠశాల అదనపు గదుల నిర్మాణంలో అధికారులు ఇంజనీరింగ్ అధికారులు సహకరించడంలేదన్నారు. సక్రమంగా లెక్కలు చెప్పలేకపోతున్నారన్నారు. అందుకు పంచాయతీరాజ్ ఎఇ హనుమేనాయక్ సమాధానం ఇస్తూ సంబంధిత నిర్మాణాలు చేపట్టిన వ్యక్తికి అదనంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఒ వాసుదేవగుప్త, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నీలావతి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపిపిని అభినందించిన ఎంపిడిఒ

లేపాక్షి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఎంపిపిని అభినందిస్తున్న దృశ్యం

మండల ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన వాసుదేవగుప్త బుధవారం ఎంపిపి వెంకటరత్నమ్మకు పుష్పగుచ్చాలు అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మండల ఎంపిపిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు తనకు సహకరిస్తే మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, వైస్‌ఎంపిపి లీలావతి, సర్పంచు ఆదినారాయణ, కో ఆప్షన్ సభ్యులు బషీర్, తదితరులు పాల్గొన్నారు.

కలేకుర్తిలో బీసీ గర్జనకు తరలిరండి... జనసేన కన్వీనర్ రవికుమార్

మాట్లాడుతున్న కన్వీనర్ రవికుమార్

కణేకల్లు, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కలేకుర్తి గ్రామంలో నేడు ఎనిమిదవ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కలయికతో జయహో బీసీ గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ మండల కన్వీనర్ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయహో బీసీ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పేకాట రాయుళ్లు అరెస్టు...

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

అరెస్టు చేసిన పేట రాయుళ్లను చూపుతున్న పోలీసులు

మండల కేంద్రంలోని బొమ్మనహాళ్ శివారుల్లో పేకాట ఆడుతున్న 10మంది జూదరులను బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల మేరకు బొమ్మనహాళ్, ఉంతకల్లు గ్రామాలకు చెందిన శంకరప్ప, హనుమంత, పాండు, బసవరాజులతో పాటు మరో ఆరు మందిని బోమ్మనహాళ్ గ్రామ శివారుల్లో పేకాట ఆడుతుండగా పేకాట స్థావరంపై తన సిబ్బందితో దాడులు నిర్వహించి రూ.24,300లు స్వాదీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నగదుతో పాటు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది రుద్ర, రాజకుళ్లాయప్ప, జగదీష్ తదితరులు ఉన్నారు.

నూతన షాలేము ప్రార్థన మందిరం ప్రారంభం...

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

మందిరంను ప్రారంబిస్తున్న దృశ్యం..

ప్రార్థన మందిరాలు సకల జనులకు ప్రయోజనం, ధైవజనులఉ సత్య క్రీసోస్తమని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కిషోర్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలో పాస్టర్ జాన్‌పాల్ నేతృత్వంలో షాలేము ప్రార్థన మందిరమును ప్రారంబించారు. తోలుత సంఘ వ్యవస్థపకులు దైవజనులు పాల్ రాజుని స్మరించి ప్రార్థనతో నూతన మందిరంను దైవజనులు, సత్యక్రిసోస్తము హైదరాబాద్, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత, కళ్యాణదుర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా కిషోర్‌చౌదరి, రాయదుర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు పాస్టర్ వీరేష్‌లు మాట్లాడుతూ ముఖ్యప్రసంగికులు, సత్య చల్లా కిషోర్, వీరేష్‌లు దైవ వర్తమానం యేసు క్రీస్తు బోధ నిన్నువలెనీ పొరగువారిని ప్రేమించు అని పేర్కొన్నారు. ఆ ప్రకారం ఇలాంటి ప్రార్థన మందిరాలు మేలు చేకూరుస్తాయని తెలిపారు. దాల్వాయి జాన్స్‌న్‌విహానో ప్రార్థన సహకారంతో గోనబావి సువార్తమ్మ ఫిలిప్పి లేటు కుటుంబ సభ్యుల ప్రోత్సహంతో మందిరం ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగ రత్నమ్మ, మండల అధ్యక్షురాలు మారుతమ్మ, మదర్ థెరిసా మహిళా సంఘ అధ్యక్షురాలు సెలినచౌదరి, ఫాస్టర్ జాన్, జోసెఫ్, జైపాల్, దేవిడ్‌పాల్, ఉరవకొండ మోషే అనంద్ స్వరూప్, పెద్దలు చల్లా రాజశేఖర్‌చౌదరి, రోజ్లీ రాజేష్, మత్తయి తిమోతి రాజన్న, ప్రసాద్, రవిరాజ్, జీవన్, సచివాలయం కన్వీనర్ పాతన్న, పాలవాయి సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరికి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. మ్యూజిక్ బృందంతో దేవుని ఘనపరచమైంది, ముఖ్యఅతిథులను సన్మానించారు.

జగనన్న పాలనలో మహిళలకు పెద్దపీట

హిందూపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

పథకాలను వివరిస్తున్న కురుబ దీపిక

జగనన్న పాలనలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని వైసిపి హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక పేర్కొన్నారు. వుమన్స్ ఎంపాలిటోలోని 29వవార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రెండుమార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ ఏనాడైనా ఇలా మీ వద్దకు వచ్చి సమస్యలను అడిగాడా అని ప్రజలను ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి ఆ తరువాత ఏడాదికి ఒకమారు మాత్రమే ఆయన వస్తారని, రెండుమార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికి హిందూపురంకు చేసింది ఏమిలేదని వివరించారు. ఈ సందర్భంగా ఇంటింటికి ప్రభుత్వ పథకాల కరపత్రాలతో పాటు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రోషన్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీనియర్ విలేఖరి రవిని పరామర్శించిన.. ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు

కణేకల్లు, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

మాజీ విలేఖరితో మాట్లాడుతున్న ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు

మండల పరిధిలోని కణేకల్లు క్రాస్‌కి చెందిన ముసలిరెడ్డి, మాజీ విలేఖరి రవిరెడ్డి వారం క్రితం ద్విచక్ర వాహనం పై నుండి ఆర్‌డిటి ఆసుపత్రి సమీపంలో కిందపడి గాయాలు పాలయ్యిన విషయం తెలుసుకున్న వెంటనే రాయదుర్గం వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త, ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి కణేకల్లు క్రాస్‌లో ఉన్న వారి ఇంటికి వచ్చి మాజీ విలేఖరి రవిని పరామర్శించారు. ఏమి అధైర్య పడవద్దని త్వరలోనే మీరు కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మెన్ ఎండ్రకాయల వండ్రప్ప, విలేఖరి ప్రదీప్‌రెడ్డి, కేశవరెడ్డి, గోవిందరాజులు, ప్రతాప్‌రెడ్డి, బసవరాజు, రామిరెడ్డి, స్టోర్ రవి, ఓబుల రాజు, బీమిరెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

భూపసముద్రంలో ఇంటి ఇంటికి మెట్టు

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

ప్రచారం చేస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

మండల పరిధిలోని భూపసముద్రం గ్రామంలో బుధవారం ఇంటి ఇంటికి మెట్టు అనే కార్యక్రమాన్ని మండల కన్వీనర్ గౌని లక్ష్మి కాంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి కుమారుడు, యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, రాయదుర్గంలో ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన జరిగిందని, ఇలాంటి పథకాలు, సంక్షేమాలు, అభివృద్ధి మళ్లీ రావాలంటే మరోసా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని గ్రామస్థులకు సూచించారు. ఇంటి వద్దకే పథకాలు చేకూరుస్తూ ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా వారి సంక్షేమమే పరమావదిగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి భరిలో ఉంచిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, వైస్‌ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైస్ సర్పంచులు, కార్యకర్తలు, నాయకులఉ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి తెదేపా ఆర్థిక సహాయం

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

ఆర్థిక సహాయం అందిస్తున్న తెదేపా నాయకులు..

మండల పరిధిలోని శ్రీధరఘట్ట గ్రామానికి చెందిన హరిజన సుందర్ అనే వ్యక్తి బుధవారం మృతి చెందడంతో ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. సుందర్ భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులుఅర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు తిప్పేస్వామి, కృష్ణ, టిడిపి నాయకులు ఎర్రిస్వామి, రవిచంద్రసాగర్, అనిల్, పురంధర తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి...

రాయదుర్గం, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

చైంజ్ ఫర్ సొసైటి టిం ఆధ్వర్యంలలో స్టీల్ ప్లాంట్ సాధన కమిటి అధ్యక్షులు బియం.నాదల్ సహాయసహకారాలతో ఈ నెల 9వ తేదీన నిర్వహిస్తున్న ఉచిత భారీ వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలనని బియం.నాదల్ బుధవారం ఓ ప్రటకనలో పేర్కొన్నారు. పట్టణంలోని తేరుబజారులో ఉన్న ఆర్యవైశ్య కళ్యాణమంటపంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు, గుండె పరీక్షలు తదితర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరానికి వచ్చే వారు ఒరిజనల్ ఆధార్‌కార్డు, తెల్ల రేషన్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు, ఆరోగ్య శ్రీ కార్డు, రెండు జతల బట్టలు తమ వెంట తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు గొల్లపల్లి జబీవుల్లా షేక్ సెల్ నెంబర్ 6302800481కు గానీ, కేపిదొడ్డి మంజునాథ సెల్ నెంబర్ 9398660804కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మా ఎస్సీ కాలనీకి స్మశాన వాటికకు స్థలంకేటాయించండి

కుందుర్పి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని అవిలేపల్లి సంబంధించి ఎస్సీ కాలనీ వాసులకు దాదాపుగా 200 కుటుంబాలకు స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులను కలిసి వినతిపత్రాలు ఇచ్చినా ఇప్పటి వరకు స్పందన లేదన్నారు. కాబట్టి ఇకనైనా అధికారులు స్పందించి గవర్నమెంట్ ప్లేసు రెండు ఎకరాలు ఎస్సీ కాలనీ వాసులకు స్మశాన వాటిక చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ పెద్దలు రామాంజినేయులు, మండల ఇన్‌చార్జ్ ఎన్.మూర్తి కృష్ణాపురం, మారుతి, ఎస్సీ కాలనీ వాసులు టి.ఆంజినేయులు, జిల్లా రామాంజినేయులు, పి.హనుమప్ప, డి.ఆంజినేయులు పాల్గొన్నారు.

ఘనంగా దేవమ్మ అమ్మవారి జాతర...

తెదేపా శ్రేణులతో కలిసి అమ్మవారిని దర్శించుకుంటున్న కాలవ..., వాల్మీకి సంఘం అధ్యక్షుడు నాయకుల బండి క్రిష్టప్పతో కాలవ మాట మంతి..., వైకాపా శ్రేణులతో కలిసి అమ్మవారి దర్శనానికి వెళ్తున్న మెట్టు..

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

భక్తుల కోలహల మధ్య ఘనంగా నిర్వహించిన గ్రామ దేవత దేవమ్మ అమ్మవారి ఊరుదేవర ఉత్సవాల్లో వాల్మీకి సంక్షేమ సమితి అధ్యక్షులతో పాటు తెదేపా, వైకాపా నాయకులు ఆయా పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. డి.హీరేహాళ్ మండలంలోని నాగలాపురం గ్రామంలో దేవమ్మ అమ్మవారి ఊరు జాతర ఉత్సవాలు జరగగా ఆయా పార్టీల శ్రేణులు, మద్దతు దారుల ఆహ్వానం మేరకు రాయదుర్గం తెదేపా అనంత పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, రాయదుర్గం వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, ఆయా రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన పలువురి ఆహ్వానం మేరకు రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమతి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, అమ్మవారి ఊరు దేవర జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామానికి చెందిన వాల్మీకి సంక్షేమ సేవా సమతి ఉప కార్యదర్శి నారాయణస్వామి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి విందుకు వెళ్లారు. ఈ సందర్భంగా బండి, కాలవ అక్కడ కలుసుకోవడంతో మాట మంతి కలుపుతూ రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఈ ఊరుదేవర జాతరలో సీఐ బోయ శేఖర్ పాల్గొని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు తో పాటు జాతరకు హాజరైన సన్నిహితులు, ఆప్తులను నారాయణస్వామి ఇంటి ఆవరణలో కలుసుకొని ఆప్యాయతలను పంచుకున్నారు. వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు వెంట ఆ సేవా సమితి సభ్యులు సిద్దలింగప్ప, అజయ్‌టైలర్ రఘు, పైతోట ముత్తప్ప, వాల్మీకి జోగప్ప, సిద్దప్ప, మిత్రులు, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, చిరుద్యోగి భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై ప్రజలను చైతన్యం చేయాలి..

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

కుష్టు వ్యాధి పై అవగాహన చేస్తున్న ఆరోగ్య సిబ్బంది...

కుష్టు వ్యాధిపై ముందుగా ప్రజలతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూపర్‌వైజర్ జి.శాంత కుమారి తెలిపారు. బుధవారం డి.హీరేహాళ్ మండలంలోని మడేనహళ్లి గ్రామంలో ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలతో కలిసి కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మనిషి సాధారణ చర్మపు రంగు కంటే కొంతమేర తక్కువ రంగు, రాగి రంగుతో ఉన్న మచ్చల ప్రాంతంలో స్పర్శ కోల్పోవడం జరుగుతుందని ప్రజలకు సూచించారు. ఆరోగ్య కార్యకర్తల ఈ కుష్టు వ్యాధిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల్లో ఉన్న వైద్యులు పరీక్షలు నిర్వహించి కుష్టు వ్యాధిగా తెలినట్లయితే ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కన్వినర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం పిబ్రవరి 07 ప్రభాతవార్త,

ఆర్థికసాయం అందిస్తున్న దృశ్యం

మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త వట్టాయప్పగారి రెడ్డప్ప అనారోగ్యంతో తృతిచెందిన విషయం తెలుసుకొన్న తెదేపా మండలకన్వినర్ శ్రీరాములు కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు అదేశాలమేరకు చంద్రన్న స్ఫూర్తితో ఉమాఅన్న ఆర్థికసాయంకింద మృతుడి కుటుంభానికి 5వేలు అర్థికసాయం అందించి తెదేపా పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగావుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మండల నాయకులతో ఉన్నం సమీక్షా సమావేశం

బ్రహ్మసముద్రం పిబ్రవరి 07 ప్రభాతవార్త,

నాయకులతో మాట్లాడుతున్న ఉన్నం

మండంలోని వేపుల పర్తి తదితర గ్రామాల నాయకులు,కార్యకర్తలతో భుధవారం ఉన్నం క్యాంప్ కార్యాలయంలో ఉన్నం హనుమంత రాయచౌదరి సమీక్షా సమావేశం నిర ంహించారు.రాబోఏ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపుకొసం మనమందరం కలిసికట్టుగా శ్రమించి 2024 ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాలని నాయకులకు చెప్పారు.గతంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి భలంగా తీసుకెళ్ళాలని వివరించారు.

సుస్థిర జీవనోపాధికై పేపర్ ప్లేట్ల యూనిట్ ప్రారంభం

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

యూనిట్టను ప్రారంభిస్తున్న చైర్మెన్ తో పాటు సంఘం సభ్యులు

స్వయం సహాయక సంఘ సభ్యులకు సుస్థిర జీవనోపాధి కల్పించడంలో భాగంగా మెప్మా సంస్థ పట్టణ ప్రగతి యూనిట్లకు శ్రీకారం చుట్టింది.బుధవారం పట్టణంలోని బియస్‌ఎన్‌ఎల్ కార్యలయం సమీపంలో ప్రగతి సమైక్య ద్వారా 2 లక్షల 42 వేలతో పేపర్ పేట్ల తయారి యూనిట్‌ను మున్సిపల్ చైర్మెన్ తుంగ ఓబుళపతి,కమీషనర్ అంజయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యుల జీవనలోపాధి కల్పించడంలో భాగంగా ఈ యూనిట్ ను ప్రారంభించడం జరిగిందని,దీని ద్వారా సంఘం సభ్యులు లాభాలను ఆర్జించాలని అప్పుడే యూనిట్ కు మంచి పేరు వస్తుందన్నారు.పట్టణంలో మరిన్ని యూనిట్ లు ఏర్పాటు చేసి సంఘ సభ్యుల అభివృద్ధి కి సహకరించాలని కోరారు.మెప్మా జిల్లా అధ్యక్షరాలు సాయిలీలా మాట్లాడుతూ ఈ యూనిట్ ప్రారంభించడానికి ముందు సభ్యులకు సాంకేతిక శిక్షణ ఇవ్వడం జరిగిందని,ప్రతి యూనిట్ కు 39600 సబ్సిడి మంజూరు అవుతందన్నారు.ఇలాంటి యూనిట్ లను ప్రారంభించడానికి మెప్మా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు లక్ష్మీనారాయణరెడ్డి,తిప్పన్న,పట్టణ కన్వినర్ రంగారెడ్డి కౌన్సిలర్లు సాయిగీత,కోఆప్షన్ మెంబర్ రఫీ,పట్టణ మహిళా అధ్యక్షురాలు కవితారెడ్డి,మెప్మా సిబ్బంది రమాదేవి,ఆదినారాయణ, యూనిట్ నిర్వహణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 9 వరకు ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు గడువు పొడిగింపు

కొత్తచెరువు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఎన్ ఎంఎంఎస్ స్కీమ్ కొరకు ఈ నెల 9వ తేది వరకు గడువు పొడిగించినట్లు శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన విద్యార్థులు ఇంకా అప్లికేషన్ సబ్మిట్ చేయని వారు, ఫ్రెస్ మరియు రెన్యువల్ విద్యార్థులు వెంటనే తమ అప్లికేషన్లను సబ్మిట్ చేయుటకు సంబంధిత ప్రధానోపాధ్యాయులను చర్యలు తీసుకోవాలని డిఇఒ ఆదేశించారు. పొరపాటున వేరే స్కీమ్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వారి అప్లికేషన్‌ను విత్‌డ్రా చేసి ఎన్ఎంఎంఎస్ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆధార్ మిస్టేక్స్ ఏమైనా ఉంటే డిఇఒ ఆఫీసర్ వారి ద్వారా ఫార్వర్డ్ చేయించుకోవాలని, గడువు తరవాత వచ్చే అప్లికేషన్‌లకు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల వారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోండి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

పాఠశాల నిర్వాహకులతో మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఎలాంటి అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని బాష్యం పాఠశాల నిర్వాహకులు అనధికారికంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తుండడంపై విద్యార్థి సంఘం నాయకులు అక్కడికి వెళ్లి నిబంధనలకు విరుద్ధంగా ఎలా అడ్మిషన్లు నిర్వహిస్తారని ప్రశ్నించారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి సదరు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పుట్టపర్తిలో అన్నాక్యాంటీన్ ప్రారంభం

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

అన్నదాన కార్యక్రమం చేస్తున్న సామకోటి ఆదినారాయణ

పేదవారి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్ ను ప్రారంభిస్తున్నట్లు టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పెర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సత్యమ్మ దేవాలయం వద్ద అన్నక్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి ఆకలితీర్చడానికి టీడిపి ప్రభుత్వం ఆనాడు అన్నా క్యాంటీన్ ను ఏర్పాటు చేసిందని వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వతా పేదవారి కడుపులు కొట్టి క్యాంటీన్‌లను రద్దుచేసందన్నారు.కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిచాలన్న ఆశయంతో ఈ కార్యక్రమం ప్రతిరోజు చెపడుతున్నట్లు తెలిపారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని వైసిపి ప్రభుత్వం రద్దు చెయ్యడం దుర్మార్గమని పేదలు ఆకలి తీర్చాలన్న ఉద్దేశంతోనె తన సొంతడబ్బులతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మరో రెండు నెలల్లో టీడిపి అధికారంలోకి రావడం ఖాయమని అప్పుడు అధికారికం

టిడిపిలో చేరిన సోమలదొడ్డి ఎంపిటిసి లక్ష్మి విశ్వనాథ్

పాముురాయి నుంచి 65 వైసిపి కుటుంబాలు టిడిపి చేరిక,

వైసిపి నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం రూరల్,పిబ్రవరి 07 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని వైసిపి కీలక నాయకులు టిడిపిలోకి క్యూ కట్టి రావడం జరుగుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు.అనంత రూరల్ మండలంలో గత 10 రోజులుగా ఇటుకలపల్లి,కక్కలపల్లి కాలనీ,చిన్నంపల్లి,పాపంపేట, రాచానపల్లి పాముురాయి గ్రామా లకు చెందిన వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరడంతో ఇటు రూరల్‌లో వైసిపి బలహీనపడి టిడిపి బలపడడంతో టిడిపి శ్రేణులో ఉత్సాహం ఉరకలు వేయడం జరుగు తుంది. అనంత రూరల్ మండలం సోమలదొడ్డి గ్రామ పంచాయితీ పాముురాయికి చెందిన వైసిపి ఎంపిటిసి లక్ష్మి విశ్వనాథ్‌తో పాటు కీలక నాయకుల 65 కుటుంబాలు బుధవారం టిడిపి లోకి చేరారు. టిడిపిలోకి చేరిన వారిలో వైఎస్ సర్పంచ్ రజిని,వెంకట రమణ,స్టోర్ డీలర్ శ్రీనివాసులు, రామశేషయ్య, డి.నాగేంద్ర,పెద్దన్నతో పాటు 65 కుటుంబాలు టిడిపిలో చేరాయి.పాముురాయిలో ఎంపిటిసి లక్ష్మి విశ్వనాథ్ ఏర్పాటు చేసిన బారీ బహిరంగ సభకు మండల,స్థానిక నాయకులతో కలసి మాజీ మంత్రి పరిటాల సునీత హజరై వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైసిపికి చమరగీతం పాడానికి ప్రజలందరు సిద్దంగా ఉన్నా రన్నారు. టిడిపి పాలనలోనే ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనార్టీలకు అధిక ప్రాధన్యత కల్పించి వారికి గుర్తింపు ఇవ్వడం జరిగిందని కాని వైసిపి అధికారంలోకి వచ్చినప్పటీ నుంచి రాష్ట్రంలో ఈ వర్గాలపై దాడులు చేస్తు వారిని అణచిచేస్తు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, తోపుదుర్తి కుటుంబ సభ్యుల అగడాలు పెరిగి పోయి ఎంతో మంది వైసిపి నాయకులు,వారి కుటుంబాలతో సహా టిడిపిలోకి వచ్చి చేరడడం జరుగు తుందన్నారు.త్వరలో జరగబోయే ఎన్నికలల్లో రాష్ట్రంలోను,నియోజకవర్గంలోను వైసిపి ఖాళీ కావడం ఖచ్చితంగా జరుగుతుందని అదే విధంగా రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు.కావున పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని వైసిపి నుంచి చేరిన కుటుంబాలకు ఆమె తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి లక్ష్మి విశ్వనాథ్ మాట్లాడుతూ విలువలు లేనిచోట ఉండాలేక విలువఉన్న టిడిపిలో చేరడం జరిగిందన్నారు. రాబోయే రోజులో మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసి వచ్చే ఎన్నికలల్లో పరిటాల సునీత గెలుపుకు కృషి చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో అనంత అర్బన్ టిడిపి సినియర్ నాయకులు డా.కె.ముని రత్నం, మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ ,ప్రధాన కార్యదర్శి రఘు,మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్,వెంకటేష్,వివిధ అనుబంద సంఘాల అధ్యక్షులు,అధిక సంఖ్యలో గ్రామ నాయకలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత

జగన్‌రెడ్డి మేము సిద్ధం నిన్ను ఓడించడానికి..

- 23వేల మెగా డిఎస్సీ పోస్టులు భర్తీ చేయకపోతే నిన్ను గద్దె దించడానికి నిరుద్యోగులు రెడీ

- మీరు బటన్ నొక్కుతారు నిరుద్యోగులు రిటర్న్ బటన్ నొక్కడానికి సిద్ధంగా ఉన్నారు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఏఐవైఎఫ్, ఏపి నిరుద్యోగ జేఏసి ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం నగరంలోని స్థానిక టవర్ క్లాక్ నుంచి నిరుద్యోగులతో కలిసి సప్తగిరి సర్కిల్ వరకు చేపట్టిన ర్యాలీకి ఏఐఎస్ఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం సప్తగిరి కూడలిలో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి నిరుద్యోగ జేఏసి కో కన్వీనర్ పవన్ యాధవ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లాయి స్వామిలు మాట్లా డుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 15 లక్షలకుపైగా నిరుద్యోగులు డిఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుంటే కేవలం 6,100 పోస్టులు మాత్రమే భర్తీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం చేయడం డిఎఈస్సు అభ్యర్థుల్లో తీవ్ర అసంతృప్తిని గురి చేసిందని జగన్‌పై మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు మెగా డిఎస్సీ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లగా నిరుద్యోగులకు ఆశ చూపించి మెగా దగా చేయడం దారుణమన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అప్రెంటీస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని దుమ్మెత్తి పోశా రు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిరుద్యో గ సమస్య ఎక్కువగా ఉందని డి ఎస్సీ నోటిఫికేషన్ ప్రతి ఏడాదికి విడుదల చేస్తామని మెగా డిఎస్సీ ద్వారా 23 వేల పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చి మరవడం సిగ్గు చేటన్నారు. 23వేల మెగా డిఎస్సీ ఉద్యోగాలను భర్తీ చేయక పోతే ని న్ను గద్దెదించడానికి కూడా నిరుద్యోగులు వెనుకాడరన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్య క్ష లు రమణయ్య, ఏఐవైఎఫ్ నాయకులు మోహన్, కొట్రీస్, ధనుంజయ, శ్రీకాంత్, సకీల్, ఏఐ ఎస్ఎఫ్ నాయకులు ఉమా మహేష్, మంజు, పవన్, రారాజు, అశోక్, సునీల్, నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ఒక్కరోజు దీక్షకు సంపూర్ణ మద్దతు.. ప్రజా సంఘాల నాయకులు

కూడేరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఎమ్మార్పిఎస్ మ హిళ అధ్యక్షరాలు స్వాతంత్ర్యకుమారి ఆధ్వర్యంలో రేపు అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ఒక్కరోజు దీక్షకు ప్రజా సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వారు మాట్లాడుతూ.. దేశంలో రాష్ట్రంలో మహిళలపై ఏదో ఒక చోట అత్యాచారాలు, హత్యలు, మానభంగాలు, వరకట్న వేదింపులు జరుగుతూనే ఉన్నాయని, ఈ అరాచకాలకు నిరసనగా ఒక్క రోజు దీక్ష చేపట్టిన ఎంఆర్‌పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర్య కుమారి దీక్షకు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. కూడేరులో వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్ని చట్టాలు ఉన్నా మహిళల రక్షణ విషయంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు రక్షణగా నేనున్నానని చెప్పుకునే పాలకులు అధికారం వచ్చాక ఏమి జరిగిన పట్టించుకో వడం లేదని నాయకులు విమర్శించారు. మహిళలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని, నిర్భయ, దిశ చట్టం అంటూ చట్టాలపై ప్రచారం చేసుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో ఆ చట్టాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పార్లమెంట్‌లో తీర్మానం చేసిన చట్ట సభల్లో 33 శాతంరిజర్వేషన్ ఇప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివరం పేట ఆంజినేయులు, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు ఆంజినేయులు, విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న ఓ.పెద్దన్న

టిడిపిలో చేరిన రాచానపల్లి మాజీ ఎంపిటిసి గువ్వల రమణారెడ్డి

వైసిపి నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పరిటాల సునీత

అనంతపురం రూరల్, పిబ్రవరి 07 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గంలో తోపుదుర్తి కుటుంబ ఆగడాలు చూడలేక నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసిపి కీలక నాయకులు టిడిపిలోకి క్యూ కట్టి రావడం జరుగుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు.అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామానికి చెందిన వైసిపి కీలక నాయకుడు మాజీ ఎంపిటిసి గువ్వల రమణారెడ్డి కుటుంబ సభ్యులతో పాటు బుధవారం టిడిపిలోకి చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత క్యాంపు కార్యాలయంలో వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన ప్పటీ నుంచి నియోజకవర్గంలో ఎమ్మెల్యే,తోపుదుర్తి కుటుంబ సభ్యులతో విధానాలతో విసిగిపోయిన ఎంతో మంది నాయకులు,వారి కుటుంబాలతో సహా టిడిపిలోకి వచ్చి చేరడడం జరుగుతుందన్నారు.త్వరలో జరగబోయే ఎన్నికలల్లో నియోజకవర్గంలో వైసిపి ఖాళీ కావడం ఖచ్చితంగా జరుగుతుందని అదే విధంగా రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు.కావున పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని వైసిపి నుంచి చేరిన వారికి ఆమె కోరారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి గువ్వల రమణారెడ్డి మాట్లాడుతూ విలువలు లేనిచోట ఉండాలేక విలువ ఉన్న టిడిపిలో చేరడం జరిగిం దన్నారు. రాబోయే రోజులో మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసి వచ్చే ఎన్నికలల్లో పరిటాల సునీత గెలుపులు కృషి చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు,మండల కన్వీనర్ జింకా సూర్యనారా యణ,మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి పాముురాయి రఘు,మాజీ కన్వీనర్ జయకృష్ణా,రాచానపల్లి ఎంపిటిసి క్రిష్ణరెడ్డి,మాజీ ఎంపి టిసి సర్దానప్ప,గ్రామ కన్వీనర్ బందెల మంజునాథ్, వివిధ అనుబంద సంఘాల అధ్యక్షులు నాగరాజు, అంజినేయులు,రఫి, నాయకులు ఈశ్వరయ్య, ఎర్రి స్వామి, వీరేష్, మల్లికార్జున, రమే ష్, ఓబిలేసు, అధిక సంఖ్యలో రాచానపల్లి గ్రామ నాయకలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి చేరిన గువ్వల రమణారెడ్డితో మాజీ మంత్రి పరిటాల సునీత

నగరంలో తీవ్రమైన నీటి ఎద్దడి

- నీటి సమస్య పరిష్కరించడంలో విఫలమైన అధికార యంత్రాంగం

- టిడిపి అధికార ప్రతినిధులు సరిపూటి రమణ నారాయణస్వామి యాదవ్

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

నగరంలో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొందని కార్పోరేషన్ అధికారులు ప్రజలకు నీటిని అందించడంలో విఫల మయ్యారని టిడిపి మాజీ కార్పోరేటర్ సరిపూటి రమణ, అధికార ప్రతినిధి నారాయణస్వామి యాదవ్, నగర కార్యదర్శి ముక్తియార్ మీడియా సమావేశంలో విమర్శించారు. గురువారం అర్బన్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నగరంలోని 50 డివిజన్‌లలో నాలుగు పంచాయితీల్లో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొం దని, వేసవికాలం రాకము నుపే ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారని విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని అందించామన్నారు. మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యేగా పని చేశారని ప్రజలకు ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా చూశారని, ప్రస్తుత ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఏం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడవలసిన బాధ్యత పాలకులపై ఉందని, వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సుధాకర్ నాయుడు, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్

ఎంఈఓ-2ల సమస్యలను పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఎంఈఓ-2ల సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ-2 జిల్లాకమిటీ ఆధ్వర్యంలో బుధవారం సైన్స్ సెంటర్‌లో సమగ్ర శిక్ష ఏపిసికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు భవాని శంకర్, ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గత ఎ నిమిది నెలలుగా ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో ఎంఈఓ-2లు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అందుకు మన జిల్లాప్రోగ్రాములలో నూ అగ్రస్థానంలో ఉండడమే నిదర్శనమన్నారు. ఇంతటి గురుతర బాధ్యతలను నెరవేరుస్తున్న ఎంఈఓ-2లు జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు ఎర్కొంటున్నారన్నారు. ఎమ్మార్సిలో రెండు గదులు ఉన్నప్పటికీ చాలాచోట్ల ఎంఈఓ-2లకు ప్రత్యేక గది కేటాయించలేదన్నారు. కాబట్టి ఎంఈఓ-1కి ఒక గది, ఎంఈఓ-2కి ఒక గది కేటాయించాలన్నారు. అలాగే ఎంఆర్‌సి సిబ్బందికి తగిన అకామిడేషన్ చూపించాలన్నారు. వివిధ పథకాల అమలు పూర్తిస్థాయిలో చేయాలంటే ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌పల సహకారం అవసరము అని, వారి జీతం క్లెమ్‌లో ఎంఈఓ-1తోపాటు ఎంఈఓ-2 సంతకం కూడా తప్పనిసరి చేయాలన్నారు. ఎంఈఓ-2 పోస్ట్ నూతనంగా క్రియోట్ చేశారు. కాబట్టే టేబుల , కుర్చీలు, అల్మారా, కంప్యూటర్, ప్రింటర్ విషన్ సౌకర్యాలు వెంటనే కల్పించాలన్నారు. ఎమ్మార్సి గ్రాంట్‌ను త్వరగా మంజూరు చేయాలని, ఎంఆర్‌సి గ్రాంట్ అకౌంట్ హోల్డర్‌గా ఎంఈఓ-1తో పాటు ఎంఈఓ-2ను అకౌంట్ హోల్డర్ చేయాలన్నారు. ఎంఈఓ-2లకు ఫీల్డ్ విజిట్‌కు ఎఫ్‌టిఏ, జిల్లాస్థాయి, మీటింగ్‌కు వచ్చినప్పుడు టిఏ, డిఏలు వర్తింపచేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలోనూ అన్ని రకాల స్కీమ్‌లను మా జాబ్ చార్ట్ మేరకు నిర్వర్తిస్తామన్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు లింగానాయక్, కోశాధికారి తిప్పేస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు, తిమ్మప్ప, రామగోవిందరెడ్డి, వెంకటరమేష్, గురుప్రసాద్, ఓబుళపతి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏపిసికి అర్జీ ఇస్తున్న నాయకులు

కాసేపల్లి టోల్‌ప్లాజా సమీపంలో కంటైనర్ బోల్తా

- ఇద్దరు వ్యక్తులు 40 ఆవులు మృతి

పామిడి (పెద్దవడుగూరు), ఫిబ్రవరి 07 ప్రభాతవార్త

తెలంగాణ నుండి కర్ణాటక ప్రాంతాలని వెళ్తున్న కంటైనర్ బోల్తా పడి అందులోని ఇద్దరు వ్యక్తులు 40 ఆవులు మృతి చెందిన సంఘటన బుధవారం వేకువజామున పెద్దవడుగూరు మండలం కాసేపల్లి టోల్‌ప్లాజా సమీపంలో జాతీయరహదారిపై చోటుచేసు కుంది. సంఘటనకు సంబందించి స్థానికులు తెలిపిన వివరాలిలా వున్నాయి.. తెలంగాణ నుండి కర్ణాటక ప్రాంతానికి ఆవులను తరలిస్తున్న నాగాలాండ్ రిజిస్ట్రేషన్ గల కంటైనర్ వేగంగా దూసు కొచ్చి టోల్ ప్లాజా సమీపంలోని జాతీయరహదారిపై బోల్తా పడిందని తెలి పారు. ప్రమాదంలో కంటైనర్‌లోని ఇద్దరు వ్యక్తులు, 40 ఆవులు మృతి చెందటం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న పెద్దవ డుగూరు పోలీసులు సంఘ టనా స్థలాన్ని పరిశీలించి మృతి చెందిన వ్యక్తుల మృ తదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి మృతి చెందిన ఆవులను క్రేయిన్ సహాయంతో వాహనంలో అక్కడి నుండి తరలించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అయితే కంటైనర్‌లోని ఇద్దరు వ్యక్తులు, ఆవులు మృతి చెందటం కారణంగా మృతి చెందిన ఇద్దరు వ్యక్తుల పేర్లు వారి చిరునామా, ఆవులను ఎక్కడి నుండి ఎక్కడికి తరలిస్తున్న పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

గోమాతల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయిండి.. బిజేపి నేత మంజుల వెంకటేష్ :

గోవధ నిషేదం అంటూ పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్న నేపద్యంలో కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో గో మాతలను అక్రమంగా కబేళాలకు తరలిస్తుండటం అత్యంత ధురా ర్హర్హం అని వెంటనే గో మాతల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బిజేపి యువమోర్చ జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాసేపల్లి టోల్‌ప్లాజా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు, ఆవుల మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బిజేపి యువమోర్చ జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ పార్టీ శ్రేణులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తెలంగాణ నుండి కర్ణాటక ప్రాంతాలని కంటైనర్‌లో అక్రమంగా గో మాతలను తరలిస్తుండటం పాశవిక చర్యగా అభివర్ణిస్తూ ఇక్కడ కంటైనర్ ప్రమాదానికి గురైంది కాబటి గోమాతలు మృత్యువాత పడ్డాయని లేనిపక్షంలో కబేళాలలో అత్యంత కిరాతకంగా హింసకు గురై మృత్యువాత పడేవని వాపోయారు. ప్రమాదం జరగటం కారణంగా గో మాతల అక్రమ రవాణా బహిర్గతమైందని తెలియ జేస్తూ గుట్టు చప్పుడు కాకుండా అనేక ప్రాంతాల నుండి రాష్ట్ర సరిహద్దులు దాటిపోతున్న సంఘటనలు కోకొల్లలని రాష్ట్రంలో ప్రతి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు ముమ్మర తనిఖీలను ద్వార అవన్నీ వెలుగులోకి వస్తాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గో మాతలను ఎక్కడి నుండి ఎక్కడికి తరలిస్తున్నారు.. గో మాతలను తరలించే మాపియాను గుర్తించి వారు ఎంతటివారైనప్పటికీ కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు పడే లా చర్యలు చేపడుతూ మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు.

పోలీసులు ప్రమాద స్థలాన్ని హడావుడిగా ఎందుకు క్లియర్ చేశారో..?

కంటైనర్ బోల్లా పడి దాదాపు 40 ఆవులు మృతి చెందిన సంఘటనా స్థలాన్ని పూర్తి వివరాలను రాబట్టకుండానే పోలీసులు హడావుడిగా ఎందుకు క్లియర్ చేశారంటూ బిజేపి యువమోర్చ జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ ప్రశ్నించారు. పెద్దఎత్తున గో మాతలు ఇద్దరు వ్యక్తులు మృతి చెందటం బాధాకరం అన్నారు. ఆవులను తరలించాలంటే వెటర్నీరీ వైద్యుడు, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు అనుతులు ఉండాలి.. తరలిస్తున్న వాహనంలో ఆవు లకు మేత, నీటిని పెట్టాల్సి ఉన్నప్పటికీ అవేవి అక్కడ కనిపించకపోవటం దారుణం అని గో మాతల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటంలో మీనవేశాలను లెక్కిన్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం హిందూ వ్యతిరేక విధానా లను విడనాడాలని హితవు పలికారు. ప్రమాద ఘటనపై పూర్తి విరాలను రాబట్టి గో మాతల అక్రమ రవాణా వెనుక ఉన్నటువంటి మాపియాను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠనంగా శిక్షించాలని లేనిపక్షంలో బిజేపి యువమోర్చ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు సన్నద్దం అవుతామని హెచ్చరించారు. బిజేపి గుంతకల్లు అసెంబ్లీ ఇన్‌చార్జ్ బండారు కృష్ణమూర్తి, పెద్దవడుగూరు, పామిడి, గుత్తి అధ్యక్షులు సుంకిరెడ్డి, ధనుంజ యగౌడ్, అంజినాయక్, నారాయణరెడ్డి, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు తిమ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మినారాయణ, సీనియర్ నాయ కులు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్‌యాదవ్, ఓబిసి మోర్చ రాయలసీమ ఇన్‌చార్జ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన గో మాతలను సందర్శిస్తున్న బిజేపి యువమోర్చ అధ్యక్షులు మంజుల వెంకటేష్

మాట్లాడుతున్న బిజేపి యువమోర్చ అధ్యక్షులు మంజుల వెంకటేష్.

కోచింగ్‌సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

అనధికారికంగా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ ఆఫీస్ వద్ద ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్ యదర్శి జి.వీరేంద్రప్రసాద్ టౌన్, ప్రధాన కార్యదర్శి కె.సాయి కిరణ్ మాట్లాడుతూ.. అనంతపూర్ టౌన్‌లో రెండో రోడ్డులో ప్లాస్మా కోచింగ్ సెం టర్, టవర్‌క్లాక్ వద్ద విశ్వంబర కోచింగ్ సెంటర్ పేరుతో ఎటువంటి పర్మిషన్ లేకుండా కేవలం ఇంటర్మీడియట్ విద్యార్థులే లక్ష్యంగా ఇంటర్మిడియెట్ తర్వాత నిర్వహించే (నీట్, ఐఐటి) ప్రభుత్వ ఎగ్జామ్స్ లక్ష్యంగా చేసుకుని లక్షల రూపాయలు వసూలు చేస్తూ ఇంటర్మిడియట్ విద్యను విద్యార్థులకు దూరం చేస్తూ కోచింగ్ సెంటర్లలో విద్యార్థులను చేర్పించుకొని ఇంటర్మిడియెట్ ఏదో ఒక కళాశాలతో ఒప్పందం క ఉదుర్చుకొని ఎగ్జామ్స్ మాత్రమే మీ కళాశాలలో రాస్తారు మిగిలిన కోచింగ్ మొత్తం మా కోచింగ్ సెంటర్‌లో విద్యార్థి చదువుకుంటాడని చెప్పి ఇంటర్మిడియెట్ కళాశాలతో ఒప్పందం కుదుర్చుకొని రెండు సంవత్సరాల తర్వాత ఆ కళాశాల నుంచి టిసి విద్యార్థికి ఇప్పించేలాగా ఒక్కొ విద్యా ర్థితో సంవత్సరానికి 12వేల రూపాయలు ఆ కళాశాలకి కట్టించే విధంగా ఒక ఒప్పందం కుదుర్చుకొని విద్యార్థులతో లక్షల రూపాయలు కట్టించుకుని పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తూ ఇంటర్మి డియెట్ బోర్డు తోను, కోచింగ్ సెంటర్ పేరుతో గాని ఎటువంటి పర్మిషన్ లేకుండా నిర్వహి స్తున్న టువంటి పరిస్థితి ఈ విధానం ద్వారా విద్యార్థులకు కొత్తి పద్ద తిని సమాజానికి నేర్చుతూ ఇంట ర్మిడియెట్ కళాశాలలో కేవలం టిసిలు ఇచ్చే బ్రాంచుల మాదిరి తయారు చేస్తున్న కోచింగ్ సెంట ర్లపై చర్యలు తీసుకో వాలని అలాగే ఇలాంటి కోచింగ్ సెంట ర్లను ప్రోత్స హిస్తున్న టువంటి కళాశాల లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు కళ్యాణ్, అరుణ్, నరేష్, చైతన్య, తౌషిఫ్, గోపాల్, బాలు, పోతున్న భరత్ పాల్గొనడం జరిగింది.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

బెస్తకులస్తుల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

- టిడిపి బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రామ్‌ప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రామ్‌ప్రసాద్

శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో బెస్త కులస్తుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. బుధ వారం మండల కేంద్రంలోని దుర్గాంజినేయస్వామి కొండపై బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు, రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు బెస్త నా రాయణ స్వామి, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు చేపల హరి, బెస్త రమేష్, బెస్త కృష్ణమూర్తిల అధ్యక్షతన బెస్త కులస్తులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత టిడిపి ప్రభుత్వంలో బెస్త కులస్తులకు జరిగిన సంక్షేమాన్ని ప్రస్తుతం జరిగిన అన్యాయాలపై వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో నారాచంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి గా చేసుకుంటేనే అన్ని రకాలుగా బెస్తలకు మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెస్త సాధికార కమిటీ సభ్యులు బెస్త చిన్న ఆంజినేయులు, బెస్త వెంకటేష్, సాయి, శంకర్, పాపన్న, ఓబులేసు, ప్రసాద్, బెస్త లక్ష్మణ స్వామి, విజయ్, సురేష్, సుభాష్ తదితరులు పాల్గొన

04ATP07_04ATP07.qxd 07-02-2024 PM 10:55 Page 1

వజ్రకరూరు మండలంలో కొనసాగిన 'బాబు షురిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ'

- జె.రాంపురం, వెంకటాంపల్లి, చిన్నతండాలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఇంటింటి ప్రచారం

- టీడీపీ నాయకులతోపాటు ప్రచారంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

టీడీపీ సీనియర్ నేత, ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో బుధవారం 'బాబు షురిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలంలో కొనసా గింది. జరుట్ల రాంపురం, వెంకటాం పల్లి, వెంకటాం పల్లి చిన్న తండా గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఆయన గ్రామాలకు చేరుకోగానే టీడీపీ శ్రేణులతో పాటు అభిమానులు, జనసేన పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. తొలుత వారితో కలిసి కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నియంతృత్వ జగన్ పాలనకు చరమగీతం పాడటానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని ప్రజలకిచ్చిన ప్రతి వాగ్దానాన్ని కచ్చితంగా అమలుచేసి సువర్ణ పాలన అందిస్తామన్నారు. నియోజక వర్గ ప్రజలు తనను కన్నబిడ్డగా ఆదరి స్తూ వచ్చి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని వారి రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిదన్నారు. ఈ ఎన్నికల్లో 1994 నాటి ఫలితాలు పునరా వృతం అవుతాయని అనా న్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల కన్వీనర్ నూతేటి వెంటేష్, చాబాల ఎర్రిస్వామి, డాక్టర్ నాగభూషణ, ప్యాపిలి నాగేంద్ర, జనసేన మండల కన్వీనర్ అచనాల కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

టీడీపీ, జనసేన నాయకులతో కలిసి కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే.

వైఎస్ఆర్‌సిపి గెలుపుకోసం అందరూ కృషి చేద్దాం

- నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేద్దా మని కలిసి కట్టుగా కృషి చేద్దామని, నియోజకవర్గ సమన్వయ కర్త ఎం. వీరాంజినేయులు అన్నారు. బుధవారం నియోజకవర్గ పరి ధిలోని గార్లదిన్నె మండల కేంద్రం జమ్మలదిన్నె, ఓబులాపు రం, పాపినపాళ్యం, గుడ్డాలపల్లి, శిరివరం, కల్లూరు, ఇల్లూరు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతో కలిసి సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి పలకరి స్తూ జగనన్న మాత్రమే ప్రజల పక్షపాతి అని ఈ సంక్షేమం కొనసాగాలంటే అది ఆయన వల్లే సాధ్యమని వివరించారు. అనంతరం ఎం.వీరాంజినే యు లు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి జగన్ సంకల్పమన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం వివిధ పథకాలను ప్రవేశ పెట్టి విజయవంతంగా అమలు చేశారన్నారు. ఇలాటి సంక్షేమ పాలన మళ్లీ మనకు అందాలంటే జగన్‌ను మరోసారి ముఖ్య మంత్రిని చేసుకుం దామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ మ ండల కన్వీనర్ నారాయణరెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజర య్యారు.

ప్రజలకు పరిచయం చేసుకుంటున్న సమన్వయ కర్త వీరాంజినేయులు

వైసీపీ నాయకులను ఆహ్వానిస్తున్న ఆ పార్టీ కార్యకర్తలు

టిడిపి లోకి కొనసాగుతున్న వలసలు

రాయదుర్గం, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నియంత పాలనతో విసిగిపోయిన అనేక మంది వైసీపీ నాయకులు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన పట్టణంలోని 9వ వార్డులో పద్మశాలి వర్గానికి చెందిన ముఖ్యులను కలిశారు. ఆ వార్డులో రాయదుర్గం పట్టణ వైసీపీ అధ్యక్షుడు శివప్ప సోదరుడు అరవా శ్రీనివాసులతో పాటు 40కుటుంబాల వారికి పార్టీ కండువా వేసి టిడిపిలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ 9వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఈసారి అత్యధిక మెజార్టి సాధిస్తుందన్నారు. ఒక్కఛాన్స్ పేరుతో గద్దెనెక్కిన జగన్ నిత్యావసర సరుకుల ధరలను అమాంతం పెంచి, పేదల బతుకుల్ని చిద్రం చేస్తున్నాడని విమర్శించారు. వేసవి రాకముందే పట్టణంలో కరెంటు కోతలు ఎక్కువయ్యాయన్నారు. వేళాపాల లేని విద్యుత్ కోతలతో గార్మెంట్స్ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చేనేతలకు అందాల్సిన వైయస్ఆర్ నేతన్న పథకంలో ప్రభుత్వం భారీగా కోతలు విధిస్తోందన్నారు. అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని పలువురు కాలవ దృష్టికి తీసు కువచ్చారు. రాష్ట్రం బాగుఁడాలంటే, అభివృద్ధిలో ముం దుండాలంటే మరలా చంద్రబా బు చల్లని పాలన రావాలని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గంలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలన్ని తాను గెలిచాక పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం, మండల కన్వీనర్ యు.హనుమంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, కేపిదొడ్డి నాగరాజు, బేకరి తిప్పేస్వామి, వై.వెంకటేశులు, ఏటూరి కుమార్, అన్నే బసవరాజు, ఖలంధర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కాలవ

సాధుచెట్టి కులబాంధవుడు జెవిఎస్

- పేదలకు ఉచిత విద్య, వైద్యం - సమాజసేవ, రాజకీయాల్లో రాణింపు

జె.ఇ వెంకటస్వామి

వెండి కవచ ధారణ లో శ్రీజలదుర్గమ్మ

శ్రీకంచి కామాక్షి కళ్యాణమండపం

శ్రీమధుర మీనాక్షి కళ్యాణమండపం

శ్రీజలదుర్గమ్మ ఆలయం

హిందూపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

సాధుచెట్టి సంఘం అభివృద్ధి, సమకాలీన రాజకీయాలు..ఈ రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ హిందూపురంలో దశాబ్దాలుగా తిరుగులేని నాయకునిగా కొనసాగ తున్నారు జె.ఇ వెంకటస్వామి (జెవిఎస్). కీర్తిశేషులు జె.ఈశ్వ రయ్య, మునియమ్మ దంపతులకు 1955లో జన్మించిన జెవిఎస్ 1972 నుండే యాగక్షత్రియ సాధుచెట్టి సంఘంలో చురుగ్గా పనిచేస్తూ 1992లో సంఘం అధ్యక్షుడయ్యారు. ఒకనాడు అంతగా ప్రాధాన్యత లేని కుల సంఘానికి నేడు సమాజంలో సమున్నత గౌరవం కలిగేలా అవిశ్రాంత కృషి చేసి సక్సెస్ అయ్యారు. సంఘం పెద్దలు, భక్తుల సహకారంతో మెయిన్‌బజా ర్‌లోని శ్రీజలదుర్గమ్మ ఆలయం పునర్నిర్మాణం, నూతన విగ్రహం అమ్మ వారికి ఎంతో అందమైన వెండి చీర ఆభరణాలంకరణ, 2001లో శ్రీకంచి కామాక్షి కళ్యాణమండపం నిర్మా ణం, గరిడీ ప్రాంగణంలో శ్రీఆంజ నేయస్వామి, వివిధ దేవతల ఉప ఆల యాల నిర్మాణం, 2015లో శ్రీమునీ శ్వర దేవాలయం పునర్నిర్మాణం, శ్రీమధురమీనాక్షి పేరుతో మరో కళ్యాణ మండపం నెలకొల్పారు. అంతేకాకుండా పేద విద్యార్థులను దత్తత తీసుకుని వారికి కాలేజీ ఫీజుల నుండి అన్ని వసతులు కల్పించారు. వీరిలో పలువురు నేడు ఉన్నత ఉద్యోగాలు సాధించడం విశేషం. పేదింటి ఆడబిడ్డల వివాహానికి 35 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నారు. పేదలు ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలకు 5 వేల రూపాయల సాయం కూడా ఏర్పాటు చేశారు. అన్ని కుల సంఘాలకు ఆదర్శంగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంపై అందరిలో హర్షం వ్యక్తమవుతోంది. మరోవైపు 5 దశాబ్దాల తన రాజకీయ జీవితంలో భయపడని మనస్తత్వం, దూకుడు స్వభావం కలిగిన నాయకునిగా గుర్తింపు పొందారు. ఒకప్పుడు హిందూపురం మున్సి పల్‌కౌన్సిల్ విపక్ష నేతగా, ఐదేళ్ల కిందట ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్‌గా విశేష సేవలు అందిం చారు. జెవిఎస్ ఎడ్యుకేషన్ ట్రస్టు పేరిట వేలాది మందికి పుస్తకాల పంపిణీ, చెన్నై శంకర కంటి ఆసుపత్రి వారిచే ఈ ప్రాంతంలో అతిపెద్ద ఉచి త కంటి ఆపరేషన్లు నిర్వహించారు. కాగా ఇటీవల కుల సంఘం అధ్యక్షునిగా మరోమారు ఎన్నికైన సందర్భంగా జెవిఎస్ మాట్లాడుతూ కులస్తుల సహకా రంతోనే సంఘం అభివృద్ధి చేశామన్నారు. కొన్ని రోజుల్లో ఉచిత అంబులెన్స్ వసతి, వైకుంఠ రథం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

గుత్తిలో ఘనంగా మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్

- యువత ఉత్తేజం ఆమోఘం : పిజెఆర్

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

తెలుగుదేశం యువ అధ్యక్షులు నారాలోకేష్ ఆదేశాల మేరకు గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం సీనియర్ నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి గుత్తి మండలంలో శ్రీసాయి కాలేజీలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఇందులో జీవానందరెడ్డి మాట్లాడుతూ.. గతంలో బాబు చేసినటువంటి భవిష్యత్తు కార్యక్రమాలను ఉదాహరణకి హై టెక్ సిటీ, గాని పెనుకొండ కియా పరిశ్రమకాని ప్రస్తుతం గజనంపల్లిలో నిర్వహించిన వారి గ్రీన్ గార్మెంట్స్ పరిశ్రమ నుంచి వేలాది మంది నిరుద్యోగులకు పొట్ట నింపుకుంటూ తమ కుటుంబాలను బాగోగులు చూసుకుం టున్నారంటే గతంలో బాబు చేసిన భవిష్యత్తు ప్రణాళిక వల్లే అన్నారు. ఈ రోజు ఆయన ప్రస్తుతం ముఖ్యమంత్రి లేకపోయినా లబ్దిదారుల కుటుంబాలు సుఖ సంతోషాలతో గడుపుతున్నాయి అంటే.. భవిష్యత్తు ప్రణాళిక ఎంత అద్భుతంగా ఉందో మీరే ఆలోచించాలన్నారు. ఎప్పుడైనా మనకి ఆయుధంలా ఉన్న మన ఓటు హక్కును మన భవిష్యత్తుకు గ్యారెంటీ గల వ్యక్తికి వేసి వేయించి నేటి తరాలకు రాబోయే తరాలకు భవిష్యత్తు గ్యారెంటీ తరహాలో పరిశ్రమలు తెచ్చుకునేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నూతన ఓటర్ యువకులంతా అమోఘమైన ఉత్తేజాన్ని చూపారు. తెలు గుదేశం హయాంలో జరిగిన భవిష్యత్ ప్రణాళికలు ఇదివరకు ఏ ప్రభుత్వ ంలో జరగలేదని మీరే ఇప్పుడు ఉన్నటువంటి మధ్యమాలలో చూసి ఆశ్చర్య పోయే విధంగా కనులారా చూస్తున్నారు కదా అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల నుంచి, కాలేజీల నుంచి యువకులు 600 నుంచి 700 వరకు నూతన యువ ఓటర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ ఉత్తేజాన్ని చూపారు.

మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మున్సిపల్ కమీషనర్ లాగిన్ ద్వారా దొంగ ఓట్ల నమోదు

ఆర్‌డిఓకు ఫిర్యాదు చేసిన గోనుగుంట్ల

ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ధర్మవరం మున్సిపల్ కమీషనర్ లాగిన్‌ద్వారా అధికారపార్టీ నాయకులు దొంగ ఓట్లను నమోదు చేస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆర్‌డిఓ వెంకటశివారెడ్డికి ఫిర్యాదు చేశారు. గ్రామాలలోనూ పట్టణంలోనూ రెండు ఓట్లు ఉండేవిధంగా స్థానిక ఎఎంల్ఎ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసిపియేతర ఓట్లను తొలగించడం కూడా చేస్తున్నారని, ఆధారాలతో ఆయన ఆర్‌డిఓ దృష్టికి తెచ్చారు. ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషనర్లకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తమ ఫిర్యాదుకు ఆర్‌డిఓ న్యాయం చేస్తారని భావిస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరి లాగిన్‌నుండి దొంగ ఓట్లు నమోదు అవుతున్నాయో అలాంటి అధికారుల పట్ల చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బద్వేలు కలెక్టర్‌కు పట్టిన గతి పడుతుం దని అక్రమాలకు పాల్పడుతున్న ఉన్నతాధికారులు గుర్తించాలని ఆయన గుర్తుచేశారు. ఎం ఎల్ఎ మాటలు విని అక్రమా లకు పాల్పడితే అలాంటి చర్య లను ఎదుర్కోకతప్పదని ఆయన ఘాటుగా హెచ్చరి ంచారు. ఎన్నికల నిబం ధనల మేరకే అధికారులు పనిచే యాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు డిష్ రాజు, అరవిందరెడ్డి, పరమేష్, గిరి ధర్, నారాయణస్వామి, నరేం ద్రనాథ్‌రెడ్డి, వీరనారప్పలతో పాటు పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌డిఓకు ఫిర్యాదు చేస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

ఇంటి పట్టా లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పనులకు వేగవంతంగా కృషి చేయండి

- అధికారులకు సూచన - ఈవీఎంలు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రమును క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

ధర్మవరం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఎన్నికల నిర్వహణ సన్నాహకాలను వేగవంతం చేయాలని, ఇంటి పట్టా లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం పనులకు అధికారులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు ధర్మవరంలో ఆకస్మింగా పర్యటించారు. తొలుత పట్టణంలోని గుట్టకింద పల్లెలో గల మోడల్ స్కూల్‌ను వారు సందర్శించారు. ఆ పాఠశాల గదులను, పరిస్థితులను వారు క్షుణ్ణంగా పరిశీలించి ఈవిఎం, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంగా వారు నిర్ణయించారు. ఈ మోడల్ స్కూల్ అణు వుగా ఉ ందని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ మోడల్ స్కూ ల్ నుంచి అన్ని పోలింగ్ బూత్ కేంద్రాలను ఈవిఎంతోపాటు ఎన్నికల సామాగ్రిని పంపాలని వారు తెలియజేశారు. తదుపరి తహశీల్దారు కార్యాల యంలో ఆర్డిఓ వెంకటశివారెడ్డి, తహశీల్దారు రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్, ఎంపిడిఓ కార్యాలయ ఏఓ అబ్దుల్ నబీ, డిఎస్పి శ్రీనివాసులు, సర్వేయర్ల అధికారులతో వారు సమావేశాన్ని నిర్వహించి, ఎన్నికల గడువు తేదీ దగ్గర పడుతున్నందున నియోజకవర్గంలో అన్ని ఎన్ని కల ప్రక్రియ పనులు వేగవంతంగా అయ్యేలా చూడాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటశివారెడ్డి, తహశీల్దారు రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్, డిఎస్పి శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దారు ఈశ్వరయ్య, ఎంపిడిఓ కార్యాలయ ఏఓ, అబ్దుల్ నబీతోపాటు రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

మోటర్ల ఏర్పాటుతో త్వరలో నగరానికి మంచినీటి సరఫరా

-మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త

నగరానికి తాగునీటిని అందించే పంపింగ్ కేంద్రంలో ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత మోటర్లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. బుధవారం ఆయనతో పాటు డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎస్ఈ రమ్మోహన్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సూర్య నారాయణ, కార్పొరేటర్లు సైఫుల్లాబేగ్, కమల్‌భూషణ్, అనిల్‌కు మార్‌రెడ్డి, బాబాఫకృద్దీన్, రహంతుల్లా తదితరులు పిఏబిఆర్ డ్యాం పంపింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పంపింగ్ చేసే మూడు మోటర్లలో రెండు విద్యుత్ మోటర్లు కాలిపోవడం వల్ల నగరానికి మంచినీరు పూర్తిస్థాయిలో అం దించలేకపోతున్నామని, త్వర లో మోటర్ల మరమ్మతులు పూ ర్తి అవుతాయని తక్షణం పుష్క లంగా నీటిని నగరానికి సరఫ రా చేస్తామన్నారు. అంతవరకు నగర ప్రజలు మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని, మర మ్మతులు త్వరతిగతిన పూర్తి చే సి వచ్చే సోమ, మంగళవారాల్లో పూర్తిస్థాయి నీటిని సరఫరా చేస్తామన్నాడు.

పిఏబిఆర్ పంపింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మేయర్, డిప్యూటిమేయర్లు

ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టండి - జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులకు సూచించారు. బుధవారం హిందూపురం పట్టణంలోని మహాత్మాగాంధీ మున్సిపల్ పాఠశాల భవనాలను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు భద్రపరిచేందుకు హిందూపురం నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూము కేంద్రంగా వినియోగించుటకు ఎంజిఎం పాఠశాలలో పలు భవనా లను పరిశీలించారు. హిందూపురం నియోజకవర్గానికి సంబంధించి రిసెప్షన్ సెంటర్ ఈవిఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ బుధవారం పాఠశాలను సందర్శించి ఆయా కేంద్రాల్లో భవనాలు వసతులు తాగునీరు, మరు గుదొడ్లు, తదితర సౌకర్యా లను పరిశీలించడంతో పా టు రహదారి సౌకర్యాలు భ దత ఏర్పాట్లపై సమీక్షిం చారు. ఈ కార్యక్రమంలో జా యింట్ కలెక్టర్ అభిషేక్ కు మార్, పెనుకొండ సబ్ కలక్ట ర్ అపూర్వ భరత్, మున్సి పల్‌కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, తహశీల్దార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

రాష్ట్రస్థాయిలో గెలిచి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి - మార్కెట్‌యార్డు చైర్మన్ కలిపి శ్రీనివాసులు

రొద్దం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలిపి గ్రామ పంచాయితీకి చెందిన అమ్మాయిలు అబ్బాయిలు కోకో ఆటలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని గ్రామానికి తల్లిదండ్రులకు పేరు తీసుకుని వచ్చే విధంగా ఆటలో రాణించాలని పెనుకొండ మార్కెట్‌యార్డు కలిపి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పల్లెల్లో మంచి ప్రతిభ ఉన్న వారిని వెలుగులోకి తీసుకుని వచ్చి వారిని అంచలంచెలుగా క్రీడా పోటీల్లో నైపుణ్యం కనబరిచే వారి కోసం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఇందులో భాగంగా కలిపి గ్రామానికి చెందిన అమ్మాయిలు అబ్బాయిలు మండల స్థాయి డివిజన్ స్థాయి జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడంపై చాలాసంతోషంగా ఉందని గ్రామస్తుల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన అమ్మాయిలకు 716 రూపాయలు అబ్బాయిలకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మరింతగా క్రీడల్లో రాణించాలని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచు శివరాజ్, ఎంపిటిసి నాగేంద్ర, సుధాకర్‌రెడ్డి, లాయర్‌చంద్ర, రామచంద్రారెడ్డి, అల్లాబకాస్, మైలారప్ప, సిద్దప్ప, నరస పన్న, రామచంద్ర, గ్రామ స్తులు తదితరులు కార్యక్ర మంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన అమ్మాయిలకు ఆర్థిక సాయం అందజేస్తున్న కలిపి గ్రామస్తులు

మార్కెట్ దినసరి రుసుం వసూలు వేలంను దక్కించుకున్న విజయ్‌కుమార్

-2024-25కు రూ.87.90లక్షలు

అనంతపురం, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త

నగరంలోని కూరగాయల మార్కెట్ దినసరి రుసుం వసూలు చేసుకోవడానికి నిర్వహించిన వేలం పాటలో విజయ్‌కుమార్ 87లక్షల 90వేల రూపాయలకు దక్కించుకున్నాడు. బుధవారం నగరపాలక సంస్థలోని రెవెన్యూ హాలులో అదనపు కమిషనర్ శ్రీహరిబాబు, రెవెన్యూ అధికారులు సతీష్‌కుమార్, సుజాతల ఆధ్వర్యంలో వేలం పాటను నిర్వహించారు. సర్కారువారి బహిరంగ వేలం పాట రూ.79లక్షలుగా నిర్ణయించగా విజయ్‌కుమార్, నారాయణస్వామిలు వేలం పాటలో పాల్గొని రూ.87లక్షల 90వేలకు విజయ్‌కుమార్ వేలంలో దక్కించుకున్నాడు. గత ఏడాది ఈ మార్కెట్ రుసుం రూ.76లక్షల 60వేలు కాగా ఈ ఏడాది అదనంగా రూ.11.30లక్షల నగరపాలక సంస్థకు ఆదాయం చేకూరింది. ఈ దినసరి మార్కెట్ రుసుం వసూళ్లు ఏప్రిల్ నుంచి వచ్చే ఏడాది మార్చి ఆఖరు వరకు రుసుం వసూళ్లు చేసుకోవడానికి గుత్తేదారునికి హక్కు కల్గివుంటాడు. ఈ వేలం పాటను గత నెల 31న నిర్వహించగా గుత్తేదారులు ఎవరూ పాల్గొనకపోవడంతో ఈ నెల 7కు వాయిదా వేసి మరోసారి బహిరంగ వేలం పాటను నిర్వహించారు.